# SUNDAY WEB SERVICE

పబ్లిషర్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మంగళవారం 18 -7-2023 సంపుటి :1 సంచిక :35 పేజీలు : 4 వెల : 3-00







## రాష్ట్రంలో నాలుగు రోజులు అతి భారీ వర్షాలు..

**ఆ జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ..!**

తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షాలు కురుస్తాయని, మరికొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం పేర్కొంటు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# బిఆర్ఎస్ నిరసలు

## రేవంత్ ఆయఖ్యలపై రైతులతో ఆందోళన

## కాంగ్రెస్‌ను పాతాళానికి తొక్కాలన్న ఎర్రబెల్లి

హైదరాబాద్,జూలై17రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అనవసరమన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు 'రైతు సమావేశాలు' నిర్వహించారు. రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై సమావేశాల్లో అవగాహన కల్పించారు. పలు చోట్ల రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతుల జోలికొస్తే కాంగ్రెస్ అడ్రస్‌ను గల్లంతు చేస్తామని హెచ్చరించారు. కెటిఆర్ పిలుపుతో 'మూడు పంటలు టీఆర్ఎస్ నినాదం-మూడు గంటల కరెంటు కాంగ్రెస్ విధానం' పేరుతో పది రోజులపాటు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్తు రద్దు అవుతుందన్న విషయాన్ని ప్రజలకు



తెలియజేస్తున్నారు. ప్రతి రైతు వేదిక వద్ద కనీసం వెయ్యిమంది రైతులకు తగ్గకుండా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్ అని,పంచాయతీరాజ్ శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అసమర్థ, దుష్ట పాలన వల్ల రైతులు అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారని అయినా బుద్ధిరాలేదన్నారు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. వ్యవసాయానికి


మిగతా 2లో




## 24 గంటల కరెంట్‌పై ఆగని సవాళ్లు

- వ్యవసాయానికి నియంత్రిత విద్యుత్ సరఫరా
- త్రీఫేజ్ ఇవ్వకుండా సింగిల్ ఫేజ్‌తో మోసం
- ఉచిత విద్యుత్ పేరుతో 8 వేలకోట్లు మాయం
- ఎక్కడికి రమ్మంటే అక్కడికి చర్చకు వస్తానన్న రేవంత్

హైదరాబాద్,జూలై17

తెలంగాణలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండడం లేదని తాను నిరూపిస్తానని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరోమారు సవాలు చేశారు. ఈ విషయం నిరూపించడానికి మంత్రి కేటీఆర్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాను వస్తానని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో త్రీ ఫేస్ కరెంటుపై అధికారులు నియంత్రణ పాటిస్తున్నారని, సింగిల్ ఫేజ్ కరెంటు మాత్రమే 24 గంటలు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో ప్రభుత్వ తీరును మరోమారు దుయ్యబట్టారు.


మిగతా 2లో





## చంద్రయాన్ ప్రాజెక్టులో హెచ్ఇసి ఇంజనీర్ల కీలక భూమిక

**17 నెలలుగా వారికి జీతాలు ఇవ్వడం లేదని ఆరోపణలు**

# రైతుల జోలికి వస్తే ఖబర్దార్

- మంత్రి సమక్షంలో వృద్దురాలు హెచ్చరిక
- చంద్రబాబు వారసుడు రేవంత్ అన్న మంత్రి



మహబూబ్‌నగర్,జూలై17 వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలపై తెలంగాణ రైతాంగం మండిపడుతోంది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రైతు సభలు నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో ఓబులాయపల్లి లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రైతు సభ నిర్వహించారు. ఈ రైతు వేదిక సాక్షిగా ఓ వృద్ధురాలు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగింది. రేవంత్..! జాగ్రత్త..!


మిగతా 2లో





## బిసిలపై జగన్ కొండ జపం

- 12వేల ఎకరాల అసైన్డ్ భూములు హాంఫట్
- మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించిన యనమల

## బాలికల సర్వతోముఖాభివృద్ధికి కస్తూరిబా స్కూళ్ల కృషి

- విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- వినూత్న పథకాలతో సామాన్యులకు విద్య
- కేజీబీవీల్లో కొత్తగా 1,543 మందికి నియామక పత్రాలు
- మంత్రి బోత్స ఆధ్వర్యంలో కార్యక్రమం


మిగతా 2లో




విజయవాడ,జూలై17 విద్యారంగంలో విప్లవా త్మక సంస్కరణలు, వినూత్న పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ తెలి పారు. కస్తూరిబా గాంధీ బాలి కల పాఠశా లల్లో కొత్తగా నియమితులైన ఉపా ధ్యాయులు ఇందులో చదివే విద్యార్థుల భవిష్యత్తు బాధ్యతను తీసుకొని, వారు అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రోత్సాహించాలన్నారు. వారిని ఉన్నతంగా తీర్చిద్దిద్దాలని సూచించారు.

## వ్యవసాయంలో అగ్రగామిగా తెలంగాణ

మూడు గంటల విద్యుత్ పాలన మాకోద్దు

రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన రైతులు

రైతులతో తీర్మానం చేయించిన ఎమ్మెల్యే పైళ్ల



యాదాద్రి భువనగిరి,జూలై17 : ప్రస్తుత పరిస్థితుల్లో సిఎం కెసిఆర్ నాయక్ త్వంలో రైతు కొడుకు కూడా రైతు కావాలని కోరుకుం టున్నారని భువనగిరి ఎమ్మెల్యే ÷ళ్లై శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ నాయ కత్వంలో వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు, ఇతర పథకాలతో నేడు వ్యవసాయం లాభసాటిగా మారడంతో రైతు కుటుంబం సంతోషంగా ఉందన్నారు. గతంలో దండగ అన్న వృవసాయమే నేడు పండుగలా మారిన వ్యవసాయం రైతులకు లాభసాటిగా మారిందని అన్నారు.

# ఎపిని గంజాయి నుంచి రక్షించండి

కుటుంబాల వ్యథలు తన దృష్టికి వచ్చాయని గవర్నర్ తెలిపారు. గవర్నర్‌తో లోకేశ్ భేటీ కావడం ఇదే తొలిసారి. ఏపీ గంజాయి రాష్ట్రంగా మారకుండా చర్యలు తీసుకోవాలని రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు టీడీపీ నేత ఫిర్యాదు చేశారు. పాదయాత్రలో రాష్ట్రం ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా గంజాయి దొరుకుతుం దంటూ మహిళలు, యువనేత లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోగంజాయికి సంబంధించిన వివరాలను సీడీ, పెన్ డ్రైవ్ రూపంలో గవర్నర్‌కు ఇచ్చారు. లోకేశ్‌తో పాటు టీడీపీ నేతలు నక్కా ఆనందబాబు, మాజీ మండలి చైర్మన్ షరీఫ్, కొల్లు రవీంద్ర.. గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. గవర్నర్‌కు ఫిర్యాదు అనంతరం లోకేశ్ తిరిగి యువగళం పాదయాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. ఏపీలో ఎక్కడ ఏ ఘటన జరిగినా దానికి కారణం గంజాయి మత్తేనన్నారు. సీఎం జగన్ నివాసానికి సమీపంలో జరిగిన ఘటనలకు గంజాయి మత్తే కారణమని గుర్తుచేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి మత్తులోనే తన డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపేశాడని.. ఉడ్తా పంజాబ్ సినిమా తరహాలో ఇప్పుడు ఉడ్తా ఏపీ అంటున్నారని విమర్శించారు. ఇన్ని ఘటనలకు గంజాయి కారణంగా ఉంటే.. సీఎం జగన్ డీజీపీని పిలిచి కనీసం వివరాలు కూడా అడగలేద న్నారు. ఆర్జీవీ తీసే సినిమాపై రివ్యూ చేయడానికి జగనుకు సమయం ఉంది కానీ.. పోలీస్ వ్యవస్థ అంత కఠినంగా ఉంటే గంజాయి కారణంగా ఘటనలు ఎందుకు జరుగుతున్నాయని.. ప్రశ్నించారు. ఏపీలో క్రైమ్ రేట్ పెరగడానికి గంజాయే కారణమని.. సీఎం ఇంటి సమీపంలో పార్క్ చేసిన వాహానాలను గంజాయి మత్తులో తగులబెట్టేస్తున్నారని గుర్తు చేశారు. చిన్న పిల్లలకు గంజాయి అలవాటు చేస్తున్నారు. తర్వాత ఆ పిల్లలనే డీలర్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. 2021-22 సంవత్సరంలో 18 వేల కేజీలకు పైగా గంజాయిని పట్టుకున్నట్టు లెక్కలు చెబుతున్నా యన్నారు. రెండు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశాక.. గంజాయి ఎంత విచ్చలవిడిగా దొరుకుతుందో అర్థమైందన్నారు. ఈ విషయాలన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని మీడియాకు లోకేష్ తెలిపారు. తన పాదయాత్ర సందర్భంగా వైసీపీ నేతలు కించపరిచే విధంగా ఫ్లెక్సీలు పెడుతున్నారు..టీడీపీ నేతలపై భౌతిక దాడులకూ పాల్పడుతు న్నారన్నారు. వైసీపీ నేతలు మా మీద దాడులు చేస్తున్నారు.. వాళ్ల ఫ్లెక్సీలకు సీఐ స్థాయి అధికారులతో భద్రత కల్పిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం దగ్గర ఇప్పటికే సమాచారం ఉందని.... మళ్లీ వలంటీర్లు వ్యక్తిగత సమాచారం సేకరిం చాల్సిన అవసరమే ముందని లోకేష్ ప్రశ్నించారు. వలంటీర్లను రాజకీయ కార్యకలాపాలకు వాడకూడదని.. స్పష్టం చేశారు. ప్రభుత్వ ఖజానా నుంచి వలంటీర్లకు వేతనం ఇస్తున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాల న్నారు. వలంటీర్ల వ్యవస్థ రాజ్యాంగేతర వ్యవస్థగా మారకూడదనేది మా పార్టీ విధానం... ఉన్న వ్యవస్థలతో సమన్వయం చేసుకుని వలంటీర్ తరహా వ్యవస్థ ఉండాలనేదే మా విధానమని స్పష్టం చేశారు.

# ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ఖాతాలో లేదు

(మొదటి పేజి తరువాయి)

**ఎందుకు అందుబాటులో ఉండొద్దని ప్రశ్నించారు.**

**కాంగ్రెస్ జాతీయ నాయకత్వం 24 గంటల**

కరెంట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంటే ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రల్లో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి లభ్యత ఉన్నా ఇవ్వడం లేదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. చత్తీస్ గఢ్ నుంచి ఇతర రాష్ట్రాలకు అమ్ముతు న్నారు తప్ప, అక్కడి ప్రజలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ వద్దు అంటే ఆయన వెంట తిరుగుతున్న నాయకులు చప్పట్లు కొడుతున్నారని, ఉచిత విద్యుత్ రద్దు అనేది జాతీయ కాంగ్రెస్ పాలసీయేనని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ విధానంపై రైతాంగం చర్చ జరపాలన్నారు. రైతులు సంతోషంగా ఉండటం కాంగ్రెస్ పార్టీకి ఇష్టంలేనట్లు ఉందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆత్మ, భావం ఆ పార్టీకి తెలియవని విమర్శించారు. వేలాది మంది బలిదానాలు చేసుకుం టుంటే కాంగ్రెస్ ఏనాడు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

తెలంగాణ యాస, భాషను అవమానిం చిందన్నారు. తెలం గాణను పోరాడి సాధించుకున్నామని.. కాంగ్రెస్ ఇవ్వలేదన్నారు. ఆ పార్టీ నాయకుల్లో తెలంగాణ ఇచ్చామనే మాటల్లోనే అహంకారం కనిపిస్తుందన్నారు. తెలంగాణలో ఏ పరిణామం జరగాలన్నా ఢిల్లీలో స్విచ్ నొక్కితేనే కాంగ్రెస్‌లో నడుస్తుందని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీకి తెలంగాణ మాత్రమే ఒక ఆత్మని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారంతో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపి చారు. అప్పుడు టీడీపీలో ఉన్నకేసీఆర్.. చంద్రబాబుని ఎదిరించారని తెలిపారు. అప్పుడే నీళ్లు, నిధులు, నియామకాలపై పోరాటం మరింత ఉధృతమయ్యిందని తెలిపారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన లేకుండా సబ్‌స్టేషన్ దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కరెంట్‌ను పట్టుకుని షాక్‌కు గురైందని చెప్పారు. ఆ పార్టీ దేశంలో విద్యుత్‌పై ఒక విధానమంటూ లేదని విమర్శించారు.

తొందరపాటులో అన్న మాటలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు సంతోషంగా ఉండటం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేనట్లు ఉందని అన్నారు. ఆ పార్టీలో నాయకుడికో విధానం

ఉంటుందని ఎద్దేవాచేశారు. చంద్రబాబు అభిమానులు ఏర్పాటు చేసిన మీటింగులో మూడు గంటల కరెంట్ చాలంటూ ఆయన శిష్యునిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్ న్యూస్

హైదరాబాద్,జూలై1 రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు గుడ్‌న్యూస్ తెలిపింది. కార్మికులకు పెంచిన వేతనాలు ఈ నెల నుంచే అందజేయనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివఅద్ధి సంస్థలో జరిగిన జిల్లా విద్యాశాఖాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు.వేతనాలను పెంచడం వల్ల ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న 54,201 మంది కుక్-కమ్ హెల్పర్లకు లబ్ది చేకూరుతుందని వెల్లడించారు. పెంచిన వేతనాల వల్ల సంవత్సరానికి రూ.108 .40 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, పర్యవేక్షణ పెంచాలని సూచించారు. పాఠశాల విద్యలో ప్రధానంగా ప్రాథమిక స్థాయిలో చోటు చేసుకున్న అభ్యసన సంక్షోభాన్ని నివారించి తరగతి వారిగా భాషా, గణితాల సామర్థ్యాలను సాధించేందుకు తొలి మెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. తొలిమెట్టును విజయవంతంగా అమలుచేసేందుకు ఈ సంవత్సరం ప్రత్యేకంగా వార్షిక ప్రణాలికను విడుదల చేస్తున్నామని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఉన్న కనీస సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ సంవత్సరం నుంచి ప్రతీ ఏటా స్టేట్ లెవెల్ అచీవ్ మెంట్ సర్వే నిర్వహించనున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సర్వే ఫలితాల ఆధారంగా భవిష్యత్ లో చర్యలు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. పదవతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సబితా ఆదేశాలు జారీ చేశారు. కోటి రూపాయల కన్నా ఎక్కువ వ్యయమయ్యే పనులను పాఠశాల నిర్వహణ కమిటీలకు (ఎస్.ఎం.సి) అప్పగించి పనులను పూర్తి చేయాలన్నారు.

## రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో సగం సర్కారువే

హైదరాబాద్, జూలై 15 : రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల జోరు కొనసాగుతున్నది. ఇంటర్ విద్యలో సర్కారు కాలేజీలు సరికొత్త రికార్డు సృష్టిస్తున్నాయి. జూనియర్ కాలేజీల్లో 50 శాతం ప్రభుత్వ కాలేజీలే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 3,216 జూనియర్ కాలేజీలుంటే వీటిల్లో 1,602 కాలేజీలు ప్రభుత్వ, 1,571 కాలేజీలు ప్రైవేటు యాజమాన్యంలో కొనసాగుతున్నాయి. ఒకప్పుడు రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల హవా సాగగా, కొన్నేండ్లుగా సర్కారు కాలేజీల జోరు నడుస్తున్నది. ఏటా గురుకులాలు, కేజీబీవీల అప్‌గ్రేడేషన్‌తోపాటు కొత్తగా ప్రభుత్వ కాలేజీలను మంజూరు చేస్తుండటంతో వాటి సంఖ్య పెరుగుతున్నది. అదే సమయంలో ప్రైవేట్ కాలేజీల సంఖ్య తగ్గుతున్నది.

# పదిరోజులపాటు రైతు సమావేశాలు

(మొదటి పేజి తరువాయి)

రైతులను అవమానించడమే అని అన్నారు. 24 గంటల విద్యుత్ వద్దన్న కాంగ్రెస్ కుట్రను రైతులకు వివరించాలని సూచించారు. కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా..? వెలుగు జిలుగుల బీఆర్‌ఎస్ కావాలా..? తెలంగాణ రైతులు తేల్చుకోవాల్సిన తరుణమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని రైతుల సమక్షంలో చర్చించాలన్నారు. ప్రతీ రైతువేదిక వద్ద రైతు సమావేశాలు నిర్వహించాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. 3 పంటలు బిఆర్‌ఎస్ నినాదం- 3 గంటల కరెంట్ కాంగ్రెస్ విధానం పేరిట సభలు నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో తన వ్యాఖ్యలతో దుమారం రేపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అవసరం లేదని పేర్కొంటూ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్రవ్యాప్తంగా నిరసనకు దారితీసింది. ఈ క్రమంలో ఇప్పటికే బిఆర్‌ఎస్ ఆందోళనలకు దిగింది. దిష్టిబొమ్మలు దగ్ధం చేసింది. తాజాగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# ఐటీపై అనిశ్చితి మేఘాలు

ముంబయి: ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి ఐటీ కంపెనీల్లో ఇప్పటివరకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో ఆర్థిక ఫలితాలను ప్రకటించాయిఇందులో టీసీఎస్ ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించితే, మిగిలినవి మోస్తరు గణాంకాలనే వెల్లడించాయి. మరో దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ సహా మరిన్ని కంపెనీలు త్వరలో ఫలితాలు వెల్లడించనున్నాయి

ఈ ఆర్థిక సంవత్సరం అంతా వృద్ధిలో మందగమనం కొనసాగొచ్చని, ఖాతాదారులు తమ ప్రాజెక్టుల వ్యయాలపై ఆచితూచి వ్యవహరించడం లేదా వాయిదా వేయడం కొనసాగొచ్చని ఫలితాల వెల్లడి సందర్భంగా ఐటీ కంపెనీల నిర్వాహకులే ప్రకటించారు. అయితే కంపెనీలు భారీ ఆర్డర్లను జూన్ త్రైమాసికంలో పొందడం, అమెరికాలో ద్రవ్యోల్బణం దిగివస్తున్నందున, ఐటీ వ్యయాలను ఖాతాదారులు పెంచుతారనే భావనతో శుక్రవారం ఐటీ షేర్లు బాగా లాభపడ్డాయి. డిజిటలీకరణ ద్వారా ఖర్చులు తగ్గించుకోవడానికి కార్పొరేట్లు చూస్తుండటం వల్లే, మన ఐటీ కంపెనీలకు ఆర్డర్లు వృద్ధి చెందినట్లు అంచనా వేస్తున్నారు.

# ఉచిత విద్యుత్‌కు కాంగ్రెస్‌దే పేటెంట్

(మొదటి పేజి తరువాయి)

పట్టించేలా బిఆర్‌ఎస్ చేస్తోందని అన్నారు,.

ఉచిత విద్యుత్ కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. సీఎం సీటుపై ఎవరు కూర్చున్నా మేం అనుకున్న అజెండా మాకు ముఖ్యం అని సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉచిత విద్యుత్, తెలంగాణ మంత్రులపై భట్టి మీడియాతో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పెద్ద ఫ్రాడ్ అని అన్నారు. ధరణి ఒక దుర్మార్గమైన సాఫ్ట్‌వేర్ అంటూ మండిపడ్డారు. ఏ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. పైపులు, ట్యాంకులు ఉన్నాయి గానీ నీళ్ళు రావడం లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. కరెంట్ కోసం బీఆర్‌ఎస్ చేసింది ఏంటి అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి ఇంకా వెలగడం లేదన్నారు. బీఆర్‌ఎస్ మంత్రులకు అవగాహన లేదని విమర్శించారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో ప్రాధాన్యత ఉంటుందనే విషయం తెలంగాణ మంత్రులకు లేదన్నారు. ఉచిత విద్యుత్‌పై కూడా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని.. ఉచిత విద్యుత్‌పై బీఆర్‌ఎస్ చేసింది ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 1999 మేనిఫెస్టో లోనే ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పామన్నారు. 'మేము చేసిన పనిని కంటిన్యూ చేస్తూ మేం చేస్తున్నాం అని చెప్తే ఎలా?' అంటూ నిలదీశారు. బీఆర్‌ఎస్, కేసీఆర్, కేటీఆర్, హరీష్ పని అయిపోయిందన్నారు. ఎత్తిపోయిన బీఆర్‌ఎస్ గురించి ఏం మాట్లాడుతాం అంటూ వ్యాఖ్యలు చేశారు. పారే ప్రతి నీటి బొట్టు, పండే ప్రతి గింజ గత ప్రభుత్వాల ఘనత మాత్రమే అని చెప్పుకొచ్చారు. లక్షల కోట్ల రూపాయలు దండుకోవడం తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదు అనేది కాంగ్రెస్ పాలసీ అని అన్నారు.

# భావితరలాలకు ఇచ్చేది పచ్చదనమే

(మొదటి పేజి తరువాయి)

అనంతరం మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. సమైక్య పాలనలో వనాలు లేక కరీంనగర్ కాంక్రీట్ జంగిల్‌గా మారిందన్నారు. కానీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు స్వయం పాలనలో కరీంనగర్‌లో పెద్దఎత్తున మొక్కలు నాటుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 9 నుంచి 10 లక్షల మొక్కలు నాటామని, మొత్తం 40 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌తో ఎంపీ సంతోష్ కుమార్ చిన్నారుల్లో కూడా స్ఫూర్తిని నింపుతున్నారని మంత్రి గంగుల అన్నారు. ఎంపీ సంతోష్ స్ఫూర్తితో ఎక్కడ ఖాళీ ప్రభుత్వ స్థలం కనిపించినా మొక్కలు నాటుతున్నామని.. వాటిని సంరక్షిస్తామని తెలిపారు. ఎల్‌ఎండీలోని ఎస్‌ఆర్‌ఎస్పీ స్థలం ఆక్రమణలకు గురికాకుండా పెద్ద ఎత్తున మొక్కలు నాటామని చెప్పారు. ఇప్పటి వరకు నాటిన మొక్కలు వృక్షాలుగా మారాయని, అవి భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇస్తాయని వెల్లడించారు. మూడు మొక్కలతో ప్రారంభమైన గ్రీన్ ఇండియా చాలెంజ్ ఇప్పుడు మహా ఉద్యమంగా మారిందని ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. ఈ మహత్తరమైన కార్యక్రమం ఐదేండ్లు పూర్తిచేసుకుని ఆరో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని చెప్పారు. కరీంనగర్ రాశి వనంలో మొక్కను నాటడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ఐదేండ్ల కాలంలో లక్షలాది మొక్కలను నాటి, వాటిని సంరక్షించామన్నారు. కరీంనగర్?లో పచ్చని మొక్కలతో అలరారుతున్న రాశివనం అద్భుతంగా ఉందని, పిచ్చి మొక్కలతో ఉండాల్సిన ఈ ప్రాంతాన్ని పచ్చని మొక్కలతో తీర్చిదిద్దిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలిపారు.

# టిడిపిలో ఉంటూ ఉచిత విద్యుత్ వద్దన్నకెసిఆర్

హైదరాబాద్,జూలై15 తెలంగాణ రాజకీయాల్లో ఉచిత విద్యుత్ వ్యవహారం అధికార-ప్రతిపక్ష పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఉచిత విద్యుత్‌పై అమెరికా తానా సభల్లో పీసీసీ అధ్యక్షుడు మాట్లాడిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నేతలు ధర్నాలు, విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే అంశంపై తాజాగాగాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తానా సభల్లో ఉచిత విద్యుత్‌పై నేను మాట్లాడిన మాటలపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం చావు అరుపులు అరుస్తుంది. మంత్రి హరీష్ రావు, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌ది కాదు. కేసీఆర్‌ది అని చెబుతున్నారు. 1999 ఎన్నికల మేనిఫెస్టో 8వ పేజీలో ఉచిత విద్యుత్ అందిస్తామని కాంగ్రెస్ చెప్పింది. అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేదు. ప్రతిపక్షంలో ఉందని గుర్తుచేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పట్లో హెచ్‌ఆర్‌డీ డిపార్ట్‌మెంట్ మాత్రమే పాలసీలను రూపొందించేది. దానికి చైర్మన్ కేసీఆర్. ఉచిత విద్యుత్ ఇవ్వడం కుదరదని కేసీఆర్ చెప్పారు. అప్పుడు తెలుగుదేశం పార్టీలో కేసీఅర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి కీలకమైనవారుగా గుర్తు చేశారు. 3500 సబ్ స్టేషన్లలో బీఆర్‌ఎస్ ఎక్కడ 24

గంటల కరెంట్ ఇచ్చినా మేము ఓట్లు అడగం. మా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లాగ్ బుక్‌లో వస్తున్న కరెంట్ నిరూపించారు. ప్రతి సబ్ స్టేషన్ దగ్గర గ్రామ సభలు పెడదాం, రచ్చబండ నిర్వహిద్దాం. రైతులతో చర్చ పెడదాం. ఏ సబ్ స్టేషన్‌లో 24 గంటల కరెంట్ వచ్చినా మేము ఓట్లు అడగం. రాకుంటే మీరు అడగొద్దు అని సవాలు విసురుతున్నా. బీఆర్‌ఎస్ 24 గంటల కరెంట్ ఇవ్వలేదు. మేము ఇచ్చిన 9 గంటల ఉచిత కరెంట్‌నే మీరు 2018 వరకు విడతల వారిగా ఇచ్చారు. కేసీఆర్ డిప్యుటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు చంద్రబాబు చెప్పులు మోసేవారు. దీనికి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వేమూరి రాధాకృష్ణ, మండవ వెంకటేశ్వరరావు ప్రత్యక్ష సాక్షులు. ఈ ఐదుగురి చుట్టూ ప్రదీక్షణలు చేసి చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇప్పించాలంటూ కోరేవారు. 9 నెలలు అయినా చంద్రబాబు.. కేసీఆర్‌కి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కేసీఆర్‌కి పార్టీ పెట్టడానికి మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కోటి రూపాయల ఆర్థిక సహాయం చేశారు.

# రాష్ట్రాల ఆర్థిక దివాళాకు ఎవరు బాధ్యులు?

**– అడ్డూ అదుపు లేకుండా అప్పులు చేస్తే ఎలా – కేంద్రం ప్రేక్షక పాత్రతో దెబ్బతింటున్న ఆర్థికరంగం**

న్యూఢిల్లీ,జూలై15 నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. జీఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుం టున్నారు. రాష్ట్రాలకు నిధులు, విధుల కేటాయింపుల్లో గతం కన్నా దారుణంగా బిజెపి వ్యవహరిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే కర్రపెత్తనం చేయాలి చూస్తోంది. తాము సూచించిన విధానంలో సాగాలని కూడా హెచ్చరికలు చేస్తోంది. అన్నింటికి మించి రాష్ట్రాలు ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నా అచేతనంగగా చూస్తోంది. దీనివల్ల రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు.

వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ తొమ్మిదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్ధతిలోనే సాగుతోంది. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహరణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇలా రాజకీయ పార్టీలకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడం లో శ్రద్ధ చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 75 ఏళ్లయినా మన భారత్ రాత మారదు. రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. రాజ్యంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమన్యాయం అందుతుందా అన్నది చూడాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీసుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ప్రజలు సంపూర్ణత సాధించేలా పథకాలు అమలు కావడం లేదు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమానతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది.

ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. వైఫల్యాలపై పాలకులు ఆత్మపరిశీలన చేసుకునే సమయమిదే.

## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె కు మద్దతు గా - సిఐటీయు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు




గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు తిరుమలగిరి మండలం కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది అనేక సంవత్సరాల నుండి బానిస సేవ చేస్తూ గ్రామాలలో పచ్చదనాన్ని పరిశుభ్రతను కాపాడే విషయంలో వారి పాత్ర ఎంతో ఉన్నదని అభివృద్ధి కోసం పనిచేస్తున్న కార్మికులను నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జి ఓ నెంబరు 60 ప్రకారం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులలో ఎక్కువమంది వెనుకబడ్డ కులాల వారికి చెందినవారు ఉన్నందున ఆర్థిక ఇబ్బందులతో అనేక అవమానాలు ఎదుర్కొన్న ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో వీరే ముందుంటున్నారని అన్నారు. కార్మికులు కోరుతున్న న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం చొరవ చూపకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులు కోరుకున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేసి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే రాంబాబు సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాసు జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, సైదులు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి గుడిలో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం స్వీట్ పంపిణీ




తిరుమలగిరి, జనంతోమనం ప్రతినిధి ,సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గం దైవదర్శనం కార్యక్రమం చేయడం జరిగింది, స్థానికంగా ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా పులిహోర స్వీట్ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమ దాత అధ్యక్షులు లయన్ మంద పద్మా రెడ్డి కార్యదర్శి లయన్ కందుకూరి లక్ష్మయ్య ,

మరియు కోశాధికారి లయన్ డాక్టర్ గాదరబోయిన సురేష్ యాదవ్, సభ్యులు లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు ,లయన్ జలగం రామచంద్రన్ గౌడ్, లయన్ సోమేశ్, లయన్ లక్ష్మణ్, లయన్ గుండ సంతోష్ ,యాదగిరి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## రైతు భీమాను దరఖాస్తు చేసుకోవాలి



తిరుమలగిరి,జనంతో మనం ప్రతినిధి ,సూర్యాపేట జిల్లా

రైతు బీమాకు తిరుమలగిరి మం డల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు దరఖాస్తు చేసుకోవాలని తిరుమలగిరి మండల వ్యవసాయ అధి కారి వెంకటేశ్వర్లు తెలిపారు .శని వారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఈనెల 30వ తేదీ వరకు అర్హులైన రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు రైతు ఆధార్ కార్డు నామిని ఆధార కార్డు ఈనెల 18 వరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చినవారు అర్హులని అని చెప్పారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి రైతు బీమాకు అర్హులైనేని అని అన్నారు రైతులు తమ దరఖాస్తులను మండల పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులకు అందజేయాలని ఆయన కోరారు. గతంలో రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు తమ దరఖాస్తును సరి చేయడానికి ఈనెల 27 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు .ఈ విలేకరుల సమావేశంలో ఏఈవో వెంకటరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒసా వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన చైర్మన్

తిరుమలగిరి జనంతో మనం ప్రతినిధి ఇటీవల మరణించిన తిరుమలగిరి మున్సిపాలిటీ సిబ్బంది ఓసా వెంకన్న దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్,ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, బిల్ కలెక్టర్స్ ఉమేష్, మహేష్, పరశురాం, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తరహా రాజకీయాల్లో మోడీ

**పార్టీలను ఏమార్చేలా నిర్ణయాలు**
**మోడీ హయాంలోనూ నెరవేరని హామీలు**

న్యూఢిల్లీ,జూలై15 మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ తొమ్మిళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. అయితే అవినీతి మరక అంటకుండా మోడీ దేశాన్ని పాలించారన్న ప్రశంసలు ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తనవైపు వేలెత్తి చూపే అవకాశం లేకుండా మోడీ జాగ్రత్తగా వ్యవహరించారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకున్నారు. అయితే పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. ప్రధానంగా నోట్లరద్దు, జీఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. తాజాగా 2వేల నోట్ల రద్దు కూడా ఇదే కోవలోకి వస్తుంది. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతుత్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీ యాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. అలాగే గతంలో మీరు చేయలేదా అని ఎదురుదాడి చేయడం ఇటీవల అలవాటయ్యింది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. తమిళనాడు లో పళనిస్వామి ప్రభుత్వాన్ని బుట్టలో వేసుకున్నాక అక్కడి ఏవగింపురాకీయాలను ప్రజలు విసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది.

రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు.ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనపైకి ఇంటెలిజెన్స్ బ్యూరో వంటి సంస్థలను ప్రయోగించి నానా ఇబ్బందులు పెట్టారు. సీబీఐ ద్వారా విచారణలు జరిపిం చారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిం చడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది.

## వింత ఆచారం

**అక్కడ దేవుడికి నైవేద్యంగా రాళ్లే పెడతారు!**



మన హిందూ దేవాలయాల్లో ఒక్కో దేవాలయానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. చాలామంది భక్తులు కూడా ఆ దేవాలయ ప్రసాదాలంటే చాలా ఇష్టపడతారు కూడా. అందుకోసం గుడికి వచ్చేవాళ్లు కూడా ఉన్నారు.ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధం. ఈ దేవాలయంలో దేవుడికి రాళ్లనే నైవేద్యంగా పెడతారట. పైగా అలా చేస్తే అనుకున్న పని ఎలాంటి ఆటంకం లేకుండా అయిపోతుందని అక్కడ వారి నమ్మకం.వివరాల్లోకెళ్తే..శ్రీకాకుళం జిల్లా షేర్ మహ్మద్‌పురం గ్రామంలో ఈ వింత ఆచారం నెలకొంది. అక్కడ గ్రామస్తులు దేవుడికి నైవేద్యంగా ఏదోఒక రాయిని సమర్పిస్తారు. ఇది కొన్నేళ్లుగా వస్తున్న ఆచారం అని చెబుతున్నారు స్థానికులు. వాళ్లు ఆ దేవుడిని 'వీరుడి తాతగా' కొలుస్తారు. నిజానికి అక్కడ దేవాలయం గానీ దేవుని విగ్రహం కానీ ఉండదు. అక్కడ గుట్టగా.. భక్తులు నైవేద్యంగా సమర్పించిన రాళ్లు మాత్రమే కనిపిస్తాయి.

అక్కడే సమీపంలో ఉండే వేపచెట్టునే దేవుడిగా పూజిస్తారు. ఈ దేవుడిని వీరుడి తాతగా పిలుస్తుంటారు.ఆ ప్రాంతంలో కుమ్మరి వాళ్లు ఉండేవారని, ఈ గ్రామంలో జరిగే పెళ్లిళ్లకు కుండలు తయారు చేసి పెద్ద ఊరేగింపుగా వచ్చి ఈ ప్రాంతంలో ఉండేవారని చెబుతున్నారు. ఆ తర్వాత క్రమేణ ఆ ప్రాంతాన్ని వీరుడి తాతగా కొలవడం ప్రారంభించారు. ఆ దారి వెంబడి వెళ్తూ ఆ స్వామికి ఏదో ఒక రాయిని సమర్పించి వెళ్తే తక్షణమే పని అవుతుందని వారి ప్రగాఢ నమ్మకం. అది కేవలం ఆ ఊరికి మాత్రమే పరిమితం కాలేదు. చుట్టు పక్కడ గ్రామస్తులు సైతం ఇక్కడకు వచ్చి రాళ్లను సమర్పిస్తుంటారు.ఈ ప్రదేశం సరిగ్గా ప్రధాన రహదారికి పక్కనే ఉంది. అత్యంత విలువైన ఈ ప్రదేశం పక్కన ఉన్న కొంత జాగా(నాలుగుసెంట్లు భూమిని) ఆ దేవుడి కోసం గ్రామస్తులు వదిలేశారు. ఈ ప్రదేశంలోనే పెళ్లిళ్లు కూడా చేసుకుంటారని చెబుతున్నారు అక్కడి గ్రామస్తులు. వినడానికి నమ్మశక్యం కాని విధంగా వింతగా ఉంది కదూ ఈ ఆచారం. ఏదీఏమైన మనిషి నమ్మకమే దేవుడు అని మరోసారి ఈ ఘటన ద్వారా తేటతెల్లమైంది.

# ప్రభాస్ సలార్‌పై భారీ అంచనాలు

## ప్రచారాన్ని కూడా భారీగా చేసేలా ప్లాన్స్

ప్రభాస్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో రాబోతున్న బిగగె÷-స్ట్ హై వోల్టేజ్ యాక్షన్ మూవీ సలార్‌పై అంచనాలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ టీజర్ ఒక రేంజ్ లో క్లిక్ అయింది. సినిమా తప్పకుండా బాక్స్ ఆఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని ఫ్యాన్స్ ఎంతో నమ్మకంతో ఉన్నారు. అయితే ఈ సినిమాను నిర్మిస్తున్న హోంబెల్ ఫిలిమ్స్ వారు డిమాండ్ కు తగ్గట్టుగానే భారీ స్థాయిలో బిజినెస్ చేయాలి అని టార్గెట్ అయితే సెట్ చేసుకున్నారు. చూస్తుంటే సలార్ సినిమా బాక్సాఫీస్ పరీక్ష కంటే ముందే మార్కెట్లో 800 కోట్ల రేంజ్ లో బిజినెస్ చేయాలి అని ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. ముందుగా సలార్ సినిమాకు నార్త్ ఇండస్ట్రీలో అయితే మంచి డిమాండ్ ఉంది. తెలుగులోనే సినిమా హక్కులను బడా నిర్మాణ సంస్థలకు అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. తెలుగులో రెండు రాష్ట్రాల్లో కలిపి ఈ సినిమా 200 కోట్లకు పైగా థియేట్రికల్ రైట్స్ ద్వారా టేబుల్ ప్రాఫిట్ వచ్చే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక ఓవర్సీస్ లో కూడా రిస్క్ లేకుండా అక్కడ కూడా థియేట్రికల్లో రైట్స్ ద్వారా సలార్ సినిమా 80 కోట్లు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక మొత్తంగా చూస్తే ఈ సినిమా థియేట్రికల్ రైట్స్ 500 కోట్ల రేంజ్ లో బిజినెస్ చేయబోతున్నట్లు సమాచారం. ఇక నాన్ థియేట్రికల్‌గా కూడా ఈ సినిమాకు మంచి డిమాండ్ అయితే ఏర్పడినట్లుగా ఇదివరకే టాక్ వినిపించింది. డిజిటల్ శాటిలైట్ అలాగే ఆడియో రైట్స్ ద్వారా ఈ సినిమా మరో 300 కోట్ల వరకు బిజినెస్ చేసే అవకాశం ఉందట. ఈ విధంగా మొత్తంగా చూసుకుంటే సలార్ సినిమా విడుదలకు ముందే 800 కోట్ల రేంజ్ లో బిజినెస్ అయితే చేసే ఛాన్స్ ఉంది. ఒక విధంగా పెట్టిన పెట్టుబడికి ఇది నిర్మాతలకు జాక్ పాట్ అని చెప్పవచ్చు. మరి విడుదల తర్వాత సినిమా ఎలాంటి కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి.




# జైలర్‌గా వస్తోన్న రజనీకాంత్

## ప్రత్యేకంగా రజనీ లుక్స్



సూపర్ స్టార్ రజనికాంత్ అంటే స్టైల్ కి కేరాఫ్ అడ్రస్ అన్నట్టే. సినిమాల్లో ఆయన వాకింగ్ స్టైల్ డైలాగ్ డెలివరీ డ్యాన్సింగ్ స్టైల్ ఇలా అన్ని నచ్చడం వల్లే ఆయన్ను సూపర్ స్టార్ చేశారు ఆడియన్స్. అసలు కండక్టర్ గా ఉన్న అతను హీరోగా చేసింది కూడా అతని స్టైల్ వల్లే. సిగరెట్ ని అలా స్టైల్ గా తీసుకోవడం వెలిగించడంలాంటివి చూసే కదా రజనికి బాలచందర్ గారు అవకాశం ఇచ్చింది. తన స్టైల్ విషయంలో రజని ఎప్పుడూ ది బెస్ట్ గా ఉంటారు. వెండితెర మీద పాత్ర తాలూఖా ప్రభావం వల్ల స్టైల్ గా కనిపించే రజని.. ఆఫ్ స్క్రీన్ కూడా తన సింప్లిసిటీలో కూడా స్టైల్ గా కనిపిస్తారు. రజని ప్రస్తుతం జైలర్ తో పాటుగా ఐశ్వర్య డైరెక్ట్ చేస్తున్న లాల్ సలాం సినిమా లో నటిస్తున్నారు. ఈమధ్యనే లాల్ సలాం సినిమా షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం వెకేషన్ మూడ్ లో ఉన్న రజనికాంత్ మాల్దీవ్స్ కి వెళ్లారు. చెన్నై నుంచి మాల్దీవ్స్ వెళ్లిన రజనికాంత్ శ్రీలంక ఎయిర్ లైన్స్ లో ప్రయాణించారు. చెన్నై నుంచి మాల్దీవ్స్ క్యాపిటల్ మాలె వరకు వెళ్లారు రజనికాంత్. చెన్నై ఎయిర్ పోర్ట్ లో రజని బ్యాగ్ పట్టుకుని కళ్లజోడు పెట్టుకుని స్టైలిష్ గా కనిపించారు. శ్రీలంక ఫ్లైలట్ లో రజనికాంత్ ప్రయాణించడం పై శ్రీలంక ఎయిర్ లైన్స్ తమ సోషల్ మీడియా వేదికగా సంతోషాన్ని వ్యక్తపరచింది. ఇక సినిమాల విషయానికి వస్తే రజనికాంత్ జైలర్ ఆగష్టు 10న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాను నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేశారు. రజని లుక్స్ తో పాటుగా అనిరుధ్ రవిచంద్రన్ మ్యూజిక్ జైలర్ కి ప్రధాన ఆకర్షణ కానున్నాయి. రజని తమిళ హీరోనే అయినా తెలుగు లో కూడా ఆయన స్టార్ క్రేజ్ సంపాదించారు. ఒకానొక దశ లో రజని సినిమా వస్తుంది అంటే ఇక్కడ స్టార్స్ భయపడే రేంజ్ ఉండేది. అయితే క్రమ క్రమంగా రజని మార్కెట్ తెలుగు లో తగ్గుతూ వచ్చింది.

# కామిక్‌కాన్‌లో తొలిసారి ప్రభాస్ ఎంట్రీ


## ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్ విడుదలకు సిద్ధం




ఒక భారతీయ సినిమా అంతర్జాతీయ స్థాయిలో కామిక్ కాన్‌లో తొలిసారి ఎంట్రీ ఇవ్వడం అనేది ప్రభాస్ అభిమానులనే కాదు టాలీవుడ్ సినీ ప్రియులందరనీ తీవ్ర ఎగ్జైట్‌మెంట్‌కు గురి చేస్తుంది. ఎందరో మహామహులకు సాధ్యం కానీ ఈ ఫీట్‌ను తెలుగు టీమ్ సాధించడం నిజంగా గొప్ప విషయమే. మార్వెల్, డీసీ లాంటి సంస్థలు వాళ్ల సినిమాలను ఇక్కడే ప్రమోట్ చేసుకుంటారు. ఇక ఇప్పుడు ఇదే వేదికపై ఒక తెలుగు సినిమా ప్రమోషన్‌లు స్టార్ట్ చేసిందంటే ఆశామాషీ కాదు. అమెరికాలో జూలై 20న జరిగే ఈ వేడుకలో ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను కూడా మేకర్స్ విడుదల చేయనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను చిత్రయూనిట్ వెల్లడించింది. కాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను జూలై 20న యూఎస్‌ఏలో జూలై 21న ఇండియాలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వేడుకకు ప్రభాస్‌తో పాటు కమల్‌హాసన్, నాగ్ అశ్విన్, దీపికా, బిగ్‌బి అమితాబ్ హాజరు కానున్నారు. ఇప్పటివరకు కేవలం ప్రధాన పాత్రల చేతులను మాత్రమే చూపించిన మేకర్స్ ఇప్పుడు గ్లింప్స్‌ను రిలీజ్ చేయబోతుండటంతో అందరిలోనూ అమితాసక్తి నెలకొంది. సంక్రాంతిని టా÷-గ్గ÷ట్ చేసుకున్నా.. షూటింగ్ ఇంకా చాలా పెండింగ్ ఉండటంతో అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రభాస్‌కు జోడీగా దీపికా పదుకొనే, దిశా పటానీ నటిస్తున్నారు. బిగ్‌బీ అమితాబ్ కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో కమల్ హాసన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నాడు. వైజయంతీ బ్యానర్‌పై అశ్వినీదత్ అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

# బ్రో సినిమాపై పెరుగుతున్న అంచనాలు

## థమన్ మ్యూజిక్‌పై రచ్చ చేస్తున్న అభిమానులు



ఈ మధ్య కాలంలో ఒక్క మోషన్ పోస్టర్‌తో సినిమాపై తిరుగులేని హైప్ వచ్చిందంటే అది బ్రో సినిమాకే. థమన్ వీర లెవల్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌కు పవన్ ఫ్యాన్స్ ఊగిపోయారు. టైటిల్ పోస్టర్‌కే ఈ రేంజ్‌లో మ్యూజిక్ ఇచ్చాడంటే.. సినిమాకింక గూస్‌బంప్స్ స్టఫ్ గ్యారెంటీ అని పవన్ అభిమానులు అంటున్నారు. థమన్ పాటలు ఎలా ఉన్నా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మాత్రం అదిరిపోయే రేంజ్‌లో ఉంటుందన్నది వాస్తవం.
వకీల్ సాబ్, భీమ్లానాయక్ సినిమాల్లో పవర్ స్టార్‌కు ఇచ్చిన మాస్ ఎలివేషన్‌ను అభిమానులు ఇప్పట్లో మర్చిపోలేరు. ఇక బ్రో సినిమాకు కూడా అదే రేంజ్‌లో మ్యూజిక్‌ను ప్లాన్ చేస్తున్నాడు థమన్.
తాజాగా థమన్ బ్రో సినిమా బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ పనులలో బిజీ అయినట్లు వెల్లడించాడు. ఈ మేరకు పలువురు వయోలిన్ విధ్వాంసులు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వాయిస్తున్నట్లు ఉన్న ఫోటోను అభిమానులతో పంచుకున్నాడు.

ఫస్ట్ సింగిల్ మై డియర్ మార్కాండేయతో సో సో మార్కులు వేసుకున్న థమన్.. సెకండ్ సింగిల్‌ను మాత్రం ఎక్స్‌ట్రార్డినరీగా ట్యూన్ కంపోజ్ చేసినట్లు ఇన్‌సైడ్ టాక్. సాయిధరమ్, కేతిక శర్మల మధ్య సాగే రొమాంటిక్ సెకండ్ సింగిల్‌ను శనివారం సాయంత్రం 3గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. మరో రెండు వారాల్లో విడుదల కాబోతున్న ఈ సినిమాలో పవన్‌తో పాటు మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరో ప్రధాన హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన టీజర్ వీర లెవల్లో రెస్పాన్స్ తెచ్చుకుంది.
తమిళంలో సూపర్ హిట్టయిన వినోదయ సిత్తం సినిమాకు రీమేక్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఒరిజనల్ వెర్షన్‌ను తెరకెక్కించిన సముద్రఖని.. రీమేక్ వెర్షన్‌ను కూడా తెరకెక్కించాడు. త్రివిక్రమ్ తెలుగు నేటివిటీకి తగ్గట్లు పలు మార్పులు చేర్పులు చేశాడు. పీపుల్ మీడియా బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది.